# సీతాపతి-గీతాపతి

డి. ఎ. నరసింహారావు

"హల్లో మిస్టర్ సీతాపతి— ఏంటి గురూ రెండు రోజులు నుంచి నీవు రాకపోతే బస్‌స్టాపే చిన్నబోయింది, ఎక్కడికి పోయావ్"

అచ్యుతరావుఅదోధోరణిలోనవ్వుతూ విష్ చేసాడు బస్‌స్టాపులో.

"ఎక్కడికిపోలేదుగురూ ఈ మధ్య మా అత్తయ్య ఒకామె వస్తే మన హైదరాబాద్ సిటీ చూపించమని ఒకటే గోల అందుకే సి యల్ పెట్టాను"

"అత్తయ్యగారంటే పిల్లనిచ్చే అత్తయ్యగారా లేకపోతే టెంపరరీఅత్తయ్యగారా— ఐమీన్ మన బస్ మేట్స్ అమ్మాయిల తల్లులాని"

"అలాంటివారు కాదులేమా మేనత్త"

"అయితే బ్రహ్మదేవుడికి కూడ నీ లైటు తెలిసుండి మేనరికంవుంచాడన్న మాట"

చిన్న హాస్యపదంగా అన్నాడు అచ్యుతరావు

"యూ సిల్లీ ఎవరైనా వింటుంటారు కొంచెం మెల్లగా మాట్లాడు అన్నట్లు మన గీతా పారాయణం వస్తుందా" మెల్లగా చెవి దగ్గరగా అన్నారు.

"ఓ రోజూ వస్తునేవుంది— గురూ మరచేపోయా ఈ మధ్య మన ప్రక్క సెక్షన్ యుడిసి లేడూ ప్రసాదుగాడు వాడితో మాటలాడింది గురూ నిన్న"

యల్‌డిసి అచ్యుతరావు అనేమాటలు వినే ధోరణిలో లేడు అంతలో వాళ్ళ కొలిగ్ సీక్రేట్ ఏజంటు 009 నర్సింహమూర్తి వస్తున్నవైపు చూస్తున్నాడు.

అచ్యుతం యింకేదో చెప్పుకుపోతుంటే సీతాపతి మాటలకు అడ్డు

---

టర్"లో మాదకద్రవ్యాల సమస్య నిర్మూలనకు నూతన మార్గాలను అనుసరిస్తారు. మత్తుమందుల సమస్యపై పనిచేసే కార్యకర్తలు, విద్యావేత్తలు, సంఘసేవకులుమొదలయినవారు కేంద్రంలో శిక్షణ పొంది పరస్పరం అభిప్రాయాలను మార్పిడి చేసుకుంటారు.

"కుటుంబతరహా" వాతావరణంలో మాదకద్రవ్యాల పీడితులకు చికిత్స జరపడం ఈ "నాన్సీరేగన్ కేంద్రం" ప్రత్యేకతలలో ఒకటి.

వచ్చాడు.

"అటు చూడు మన ఏజంట్ 009 మూర్తి ఎలా వస్తున్నాడో డిటో గోల్డు ఫింగర్‌లోని సీన్ కెనరీలా వున్నాడు కదూ" సీతాపతి అన్నాడు. నిజంగానే నర్సింహం చాలా పొడుగ్గా సన్నంగా వుంటాడు అందులో ఎత్తుగా దువ్విన తల పిచ్చికుల గూడులా చేస్తాడు.

"వాడేంటి గురూ— నీవు లేవూ ఒమన్ షరీఫ్‌లాగ అందుకే గీతాపతి అంటుంటాము మేమిద్దరం"

"ఏమిటి అచ్యుతం కోసేస్తున్నాడు వస్తూనే చేయి కలిపి అడిగాడు మూర్తి.

"ఏం లేదు నీవు అజ్ఞాతవాసం చేస్తున్నావేమో అని అంటున్నాడు ఎందుకో తెలుసా పూర్తిగా మీసాలు గీసేసావు కదా అచ్చం అలాగే వున్నావు"

పాపం ఇదివరలో ఏదో ఫాషన్ కొరకు మీసాలు త్రిప్పేలా పెంచి తల చెంపలకు బ్లేడ్ చేయించుకునే మూర్తికి తకీమవి జవాబిచ్చాడు సీతాపతి

వెనుకనే ఎవరికి కనిపించకుండా చెట్టు మాటునుంచి విన్న గీతకు ఒక్కసారి నవ్వు వచ్చింది

అంతలో బస్ రావడం జనంఎక్కువగా వుండుటచే వెళ్ళిపోయింది, వేరొక బస్ వచ్చింది చిన్న సంకుర సమరం చేసుకొని అందరూ ఎక్కుతున్నారు. అంతమందిలో దుస్సాధ్యమని గీతకూడ ఎక్కలేదు,

"పదగురూ పోదాం ఈ బస్‌లో నైనా వ్రేలాడుకుంటూ" పాపం అచ్యుతరావు రెండు మూడుసార్లుఅన్నా వినిపించుకోకుండా దూరాన ఎవరో వస్తుంటేచూస్తున్నాడు.

"ఆయన ఏమైనా బస్ దృష్టిలో వుంటేగా పాపం గీతగురించి కళ్ళన్నీ తలాష్ (అన్వేషణ) చేస్తున్నాయి"

"అటు చూడు మూర్తి గీతే కదూ అబ్బా ఏమిటో పాపం యింత లేటు"

"కాదు సీతాపతి నాకంటే నీకు కను దృష్టి తక్కువైనట్లుంది ఆమెగీతకాదు, అయికా యింత సేపటివరకు రాకుండా వుంటుందా అప్పుడే మీకంటే ముందే జారుకుతుండవచ్చు"

"అయ్యో—అయ్యో అలా అంటావేమిటి గురూ ఒకరికొకరు చూడకుండా వుంటారా. పాపం అడదిగా యింటిలో వంట వగైరా ఎంత పని చేస్తే మాత్రం యింటిలో అది తప్పుతుందా" "చెట్టు వెనుక వున్న గీతకు ఒక ప్రక్క ఒళ్ళు మండుతుంది అయినా ఏమనగలదు.

"వస్తుందిమాత్రం గీతకాదుగురూ.... మాధవీలతలా వయ్యారంగాఒళ్ళూపుతూ వస్తుందిగాని ఈమెవరో చిన్నసైజు ఎలిఫెంట్‌లా కనిపిస్తుంది"

"లేదుమూర్తి గీతే నాకంటే మీకు తెలుసా నాగీత.... కాకపోతే నేను తాజ్‌లో పార్టీయిస్తా గీతేగానిఆమె అయి వుంటే నీవిస్తావామరి"

సీతాపతిఆవేశముతోఅన్నాడు. పాపం యింకా ఆమె కంట బడలేదుగా.

అంతలో బస్‌రావడం అందరూ గుంపుగా ఎక్కడం అయింది. వీళ్ళ సంభాషణ వినలేక అందర్నీ తప్పించుకొంటు గీత బస్ ఎక్కడం అచ్యుతరావ్ దృష్టిపడింది

"అదిగో గురూ గీత బస్ ఎక్కేసింది"

సీతాపతి ఆమాట వినగానే యిద్దర్నీ వదిలి ముందుకు కదలబోయేసరికి నర్సింహమూర్తి చెయ్యపట్టుకొని ఆపివేశాడు.

"ముందు పందెం ఓడిపోయినందుకు పార్టీ యిచ్చి కదులు యిటుచూడు యిందాకటి వైట్ ఎలిఫెంట్ ముసలిది"

"ప్లీజ్ ముందుపదగురూ పార్టీ మరోసారిస్తాగాని" ముఖం తేలేసాడు.

"నో....నో.. అదేంకుదరదు పద ముందు"

"హలో ప్రసాద్ గారు విష్ యు గుడ్ లక్ గీత వస్తుంది చూసుకోండి ఈరోజు మీషిఫ్టు"

వ్యంగ్యంగా కిటికీదగ్గరే కూర్చున్న ప్రసాద్‌రావ్‌ని అన్నాడు అచ్యుతరావు.

"ఏమిటి మూర్తి గీతముఖం కనిపించలేదు. ఏదోలేదేనిటా బాగ్ అయినా కనిపించింది"

నిట్టూరుస్తూ పోతున్న బస్‌ని చూచి ముగ్గురూ తాజ్‌మహల్ వయిపు దారితీసారు.

* * *

లంచ్ టైమయింది వందలాది ఉద్యోగులు అంతవరకూ ఫైల్స్ ముందు, టైప్ మిషన్స్ ముందు విసిగిపోయి బైటకు చీమలపుట్టల్లావస్తూ కాంటిన్స్‌లో దూరేవారు. గార్డెన్‌లో పొదలమాటున టిఫిన్ డబ్బాలు విప్పుకుంటున్నారు.

మనహీరో త్రయం క్యాంటిన్‌లో దూరారు వీరిముగ్గురు ఒకే సెక్షన్‌లో వుంటారుకాని గీత వేరే డిపార్టుమెంటు అయివుండుటచే ఆమె గురించి రెండు మూడుసార్లు జి.ఎ డి వయిపుపోయాడు కాని ఎప్పుడూ ఎ ఎన్ గారిదగ్గర కెళ్ళిందనే వ్యూసుచెప్పేవాడు. యింకసాధ్యం కాలేదని కిటికీగుండా బైటకు చూస్తున్నాడు గీత కోసం.

"ముందు టిఫిన్ చెయ్యి. ఈ మధ్య మరీ ప్రేమపిచ్చి ఎక్కువయిపోయింది అందులో ఇవాళ రెండుసార్లు పనివదిలేసి వెళ్ళిపోవడం ఫైల్సన్నీ పడిఉండిపోయాయని యస్ ఓ ఏడుస్తున్నాడు" అచ్యుతరావు యిడ్లీ తింటూ అన్నాడు.

అసలు ఆసెక్షన్‌లో వున్న అందరిలోను సీతాపతే సిన్సియర్‌గా పని చేస్తాడు ఆఫీసు టైమయ్యేసరికి పని పూర్తిచేసే సీతాపత చే సెక్షన్ ఆఫీసర్‌కు ఎంతోయిష్టం. అటువంటిది తన మీద కోపమొస్తుందా అనుకున్నాడు_

"గురూ ఊరికేచూడకు ఆముసిలోడున్నాడే రంగనాధం ఎయస్‌గారు ఏమయి ఏళ్ళపైబడ్డా అప్టెనో గీతరావడం ఏదో చెపుతూనే వుంటాడు. మెల్లగా వస్తుందిలే సీతా" కప్పీ సిప్‌చేస్తూ అన్నాడు మూర్తి.

అంతలోనే రంగనాధం అసిస్టెంటు శక్రటరీ కాంటిన్‌లోకి దూసుకుపోవడం ముగ్గురికీ గుండె దడదడలాడింది.

ఇంతలో బయట మామిడిచెట్టుక్రింద స్నేహితులతో ముసిముసిగా మాటలాడు తున్న గీత కనబడేసరికి బిల్లుచెల్లించి గాలిలోకి పొగవదులుతూ బయటకు వచ్చాడు-

రిచర్డు బర్టన్ ఫోజు పెట్టి ఆరుకళ్ళు తనమీదపడేసరికి అందర్నీ వెంటవేసు కొని ముందుకుసాగింది-

"పదండోయ్ పాన్ తీసుకుందాము"

గీతవస్తున్న వైపే నడుస్తూ కిళ్ళీ కొట్టుపెప్పు నడిచాడు సీతాపతి.

"అయ్యో గీతాపతి ఎంత కష్టంరా నీకు" నోరూరుకోలేని మూర్తి అనడంతో గీత స్నేహితులు ఒకరిముఖాలొకరు చూసుకున్నారు. పాపం గీత చిన్నతనం చేసుకొంది మనసుని-

సాయంకాలం వేసవి గాల్పులింకా తగ్గలేదు మీద ఫాన్ గాలికూడా వేడిగానే వుంది. సీతాపతి సిగరెట్ మీద సిగరెట్ కాల్చుతూ పైల్స్‌లో మునిగివున్నాడు. పొగంతా ఫానుగాలికి రింగులుతిరుగుతూ పోతుంది.

చిత్రగుప్తుని చిట్టాలా ఇన్‌లోఎత్తుగా వున్నాయి సిగరెట్ గట్టిగాపీల్చి పైకి వదులుతున్నప్పుడు దృష్టి గోడగడియా రంమీదపడింది. నాలుగయిందని నిట్టూర్పు విడిచాడు. గీతప్రక్కనున్న సెక్షన్ ఆఫీసర్‌తో మాటలాడుతోంది. మూర్తి ముఖంకేసి చూశాడు. మధ్యాహ్నం సంఘటన ఏమయినారిపోర్టుచేస్తుందేమో అన్నట్లు భయం దోహదమవుతుంది. సీతాపతి కొద్దిక్షణాలు కళ్ళప్పచెంగి

## జోక్స్

రాజు:- ఎంట్రా ఆకట్లు యాక్సి డెంట్ అయిందా? ఏంటీ!

శేఖర్:-నామాజిప్రేయసి భర్త పోష్టుమేనట్రా

విలేకరి:- కవితల పోటీ నిర్వహించటంలో ప్రధానుద్దేశ్యం వివరిస్తారా?

నిర్వాహణధికారి:- ఏముంది? ఎన్నిపోటిల్లో పాల్గొన్నా మా వాడి కవితలకి బహుమతి రాకపోవటమే.

(ఎండాకాలం రోజులవి ఓ హోటల్‌దగ్గర ఇలా వ్రాసుంది)

ఒకప్లేట్ బజ్జి తీసుకున్న వారికి ఒకగ్లాస్ మంచినీళ్ళు ఫ్రీ

-కొండల వెంకటేష్
నేలకొండపల్లి

ఆమెను చూశాడు. పాలనురుగులాంటి జరీఅంచుచీర అదేరంగు జాకెట్‌తో ఎంతో అందంగా కనిపించింది. తన దృష్టి మరల్చి మరలా ఫైలులో నిమగ్న మయ్యాడు.

"ఎక్స్‌క్యూజ్ మీ" మృదువైన ఆమె స్వరం విని తలఎత్తాడు. దేవతలా నవ్వ

తూ తన ఎదురుగావుంది. అచ్యుతం, మూర్తి ముఖాలువిత్తి గుడ్లగూబల్లా కళ్ళు విప్పిచూస్తున్నారు తనవైపే.

"ఈ ఫైల్ మీ డిపార్టుమెంటులో డిస్‌పాచింగ్ కావలసింది మాదగ్గరకొచ్చింది. ఏమనుకోకండి యస్.ఓగారు పంపించారు" చిన్నగా నవ్వుతూ అంది.

"ప్లీజ్ ఈరోజే కావాలంట చేసి ఇచ్చేస్తారా?"

"సారీ చూడండి యిక్కడెన్ని పడున్నాయో. అర్జంటేకాదు స్పెషల్‌కూడా-రేపు లీజర్ టైముకి చేయగలను."

"ప్లీజ్ ట్రైయువర్ బెస్టు టుడే"

"సారీ ఐకాంట్"

"సరే రేపు కంప్లీటు చేస్తారుగా?" చక్రాల్లాంటి కళ్ళుత్రిప్పుతూ అంది-

"ఓ.యస్"

"థాంక్యూ" హంసలా వూగుతూ పోయింది.

మూర్తి పళ్ళన్నీ బైటపెట్టి నవ్వుతున్నాడు."ఛాన్స్ కొట్టావ్" అన్నట్లుంది అతనిచూపు.

ఫైల్సన్నీ పూర్తి చేసేసరికి అరయింది తనసెక్షనంతటికీ తనొక్కడే వున్నాడు. అప్పటికే మూర్తి, అచ్యుతములు వెళ్ళిపోయారు వాళ్ళకి తెలుసు పనిపూర్తి చేయందే ఇంటికి కదలడని- జంట్స్ టాయిలెట్‌కి వెళ్ళి మొహం కడుక్కొని బయటకు వచ్చాడు.

సీతాపతి యింటికివచ్చి స్నానంచేసి హుస్సేన్‌సాగర్ టాంక్ బండమీదకు వచ్చాడు. వేసవికమక ఇంటిలోవుండలేక చీమల్లా పిల్లలనుకూడా చంకనేసుకొని చల్లగాలికి వచ్చినపెద్దలు.యువతీయువకులజంటలతో రద్దీగావుంది.

మెర్క్యూరీ దీపకాంతులతో వెలుగొందుతుందినీలాసంలో మిణుకుమిణుకుమనేనక్షత్రమాలలు పకృతినిఆహ్వానిస్తున్నట్లున్నాయి. కాళీ బెంచీమీద పోయి సీతాపతి దూరంగా చూస్తున్నాడు అతని మస్తిష్కంలో అంతా గీత గురించి ఆలోచనలే. గీతను తనెంతో ప్రేమిస్తున్నాడు, అరాధిస్తున్నాడు కాని ఆమె కొంచమైనా తనవైపు చూడదే అందని దాని గురించి ఆశించడం ఎందుకు అనుకున్నాడు ఇంతలో ప్రక్కనే ఎవరో అమ్మాయి వచ్చి కూర్చుంది. సీతాపతి ఒక్కసారి తన కళ్ళను తానే నమ్మలేకపోయాడు గీత ప్రక్కనే దూరంగా కూర్చుని తన ముఖంలోకే చూస్తుంది.

"రోజు మీరు వస్తుంటారాఇక్కడకు దేవత ప్రసన్నమై మాటలాడుతున్నట్లు అనుభూతి పొందాడు ఆమె మొదటిసారిగా తనను పలకరించేసరికి,

"లేదండి....ఎప్పుడో మనస్సులో బాగాలేకపోతే వస్తుంటాను" రోజు తననింతగా ఏడిపించే సీతాపతికి కూడ మనోవ్యాధులుంటాయా అనుకొంది.

మీకు మనస్సు బాగాలేకపోవడమా పర స్త్రీలను ఎక్కడ కనిపించినా ఏడిపించే మీకు, ఆనందంతో వుండే మీకు మనస్సు బాగా లేకపోవడమా?"

నవ్వుతూ అదోలా చూసింది. ఆమె

మాటల ధోరణి ఏమీ అర్ధంకాలేక తిక మక అయి ఆశ్చర్యపోయాడు.

రోజు తను ఏడిపిస్తున్నాడని ఈ రోజు అనుసరించి వచ్చి యిలా అడుగుతుందా అనుకున్నాడు.

"మాటలాడరేం చెప్పండి.... ఒక స్త్రీ ఒంటరిగా రోడ్డు మీద కలుస్తుంటే అబలని పదిమంది ఫ్రండ్సుతో కలిసి ఏడిపించటం మీకు యిష్టమా"

తొణకకుండా అడిగింది.

సీతాపతి ముళ్ళమీదకూర్చున్నట్లుంది గీత నింతవరకూ తనేమోఅనుకున్నాడు నలుగురితో కలసి గీత నా గీత అని తారాపథంగా చెప్పుకున్న తను ఎదురుగా ఆమె ప్రత్యక్షంగా మాటలాడుతుంటే తన నోరు మెదలలేదు.

"క్షమించండిసీతాపతిగారు మిమ్మల్ని అడగకూడదనుకున్నాను గాకి.... ఆత్మీయులకు కాకుంటే యింకెవర్ని అడగాలి చెప్పండి అందులో స్త్రీని దయచేసి యికమీదట నన్నేమీ అనవద్దని ప్రార్ధిస్తున్నాను"

గంభీరంగా జీరవోయిన కంఠంతో అంది.

ఆమె కంటిలో నీరు ముత్యాల్లా మెరుస్తున్నాయి. సీతాపతి హృదయం కరిగిపోయింది. తల తిరిగినట్లయిపోయింది.

"గీత నన్ను క్షమించు గీత. ఇంత సహృదయం నీలోవుందని అనుకోలేదు గీత యింతవరకూ ఏదో తప్పు జరిగిపోయింది. యికముందు అలా చేయనని ప్రమాణంచేస్తున్నాను గీత"

అప్రయత్నంగా ఆమె హస్తంలో సీతాపతిచేయపడిందిగాని ఆమెవిడిపించుకోడానికి ప్రయత్నించలేదు. నిమీలనేత్రాలతో అతనిముఖంలోకిచూపింది.

"క్షమించండి మీసంభాషణలో స్త్రీ పురుషులమనే భేదాల్నే మర్చిపోయారు"

గభాలున చేయిలాగుకున్నాడు తను చేసిన తొందరపాటుని గ్రహించి.

"ఏమండి పదేసార్లు నన్ను క్షమించమనకండి.. మీవంటి సంస్కారవంతులు, విద్యావంతుల ప్రేమను నేను పొందడం వలననేనెంతోఅదృష్టవంతురాల్ని.... ఏపూర్వపుణ్యఫలమో నేడీ రోజు మన చేతులు కలిపించిన భగవంతునికి కృతజ్ఞురాలను"

"గీత...."

ఆశ్చర్యపోయాడు జీవితంలోఎన్నడూ పొందలేని అదృష్టంవరించినట్లుగా ఫీలయ్యాడు. ఆమెతలలో మల్లెలు ఒక్కసారి అతనిని చకితుడ్నిచేసాయి.

*   *   *

తాజ్‌మహల్‌లో భోజనంచేసి యింటికివచ్చి ఫోమ్‌బెడ్‌మీదవాలిన సీతాపతికి కంటిమీద నిద్రలేదు ఎనలేని ఆనందముతోఅతనిహృదయం గంతు లేసింది. గీత తనకు ప్రేయసి. జీవితభాగస్వామినిగా కాబోతుంటే తనెంత అదృష్టవంతుడోని మురిసిపోయాడు. యినాళ్ళు గీత తననసలు కన్నెత్తిచూడకపోయేసరికి తనను ప్రేమించలేదని కృంగిపోయాడు, పాపం తనెంతచెడ్డగా ఆమె

ముందుప్రవర్తించినా సహృదయముతో ప్రేమించింది, తనుమొదట గుంటూరు నుంచి హైదాబాదువచ్చాడు. అసలు తనతండ్రి చండశాసనుడు వేరే కులం పిల్లలి వివాహమాడుతానంటే దూర్వాసుడిలా ఎగురుతాడు యిప్పుడు గీతను పెళ్ళి చేసుకుంటున్నట్లు ఎలా చెప్పాలో అర్థం కాలేదు

టాంక్ బండ్ మీద గీత మాటలే పదే పదే గుర్తుకువస్తున్నాయి పాపంతనెంత కష్టంకలిగించకపోతే యిలాధైర్యం చేసి అడుగుతుంది. ఏడుమాసాలక్రితం తను యుడిసిగా ప్రమోషన్ వచ్చినపుడు గీత స్టెనోగా జి ఎ డిలో చేరింది. ఒక రోజు నంబర్ బస్‌లో తను నర్సింహమూర్తి అచ్యుతం నిలుచున్నారు. అంతలో గీత అందరిని తప్పించుకొంటు పాపం లోపలకువచ్చి తనూ నిలుచుంది, అసలు కాలేజీలేడీస్ స్పర్శలకొరకయి తపించే నవవిద్యార్థులంతా వెనుకసీట్ల దగ్గరే బల్లుల్లా వ్రేలాడుతుంటారు

సీతాపతి గీతకుపక్కగా శరీరం అమెభుజాలకు అనిస్తూ నిలుచున్నాడు. తెల్లనిశరీరంపై నల్లనిచీర బ్యాక్ ఓపెన్ జాకెట్ అయి వుండడంవలన జానెడు నడుంకనిపిస్తుంటే కళ్ళప్పగించి చూస్తున్నాడు—

మహేశ్వరిలో "స్టేట్ రౌడీ" ఫిల్మం టగురూ ఈవేళపోదామా

"యిందాక నీవుచెప్పిన ఫిల్ము కంటే సంగీత్‌లో "కిస్ దగర్ల్స అండ్ మేక్ దెమ్‌డై" చాలా బావుందంటున్నారు అచ్యుతం.

పాపంగీతకిమాటలకు కళ్ళనీరు తిరిగినంతపనయింది. వెధవ మగవాళ్ళు చేస్తున్నది. వెధవ పనులయినా హీరోల్లా పెల్లడి చేస్తుంటారనుకుంది మనస్సులో బస్సుయింతలో నాంపల్లిరావడం గీతకు సీటుకాళీగా దొరికితే కూర్చుంది

"ముసలవాడికి ఏమి అదృష్టంరా రియల్లీ హిఎఈజ్ లక్కీ ఫెలో

సీతాపతి వుండలేక అనేసాడు పాపం ముసలాడే-దాని అతని ప్రక్కన కూర్చున్నగా తను చూసి వాళ్ళేడిచినట్లై పాపం సూపర్ బజార్ దగ్గరేదిగిపో గానే సీతాపతి మాటలాడకుండా కూర్చున్నాడు. గీత తలప్రక్కకు తిప్పుకొని దగ్గరగాఒదిగి కూర్చున్నది.

"చిన్న తనంలో మాస్టరుబడిలో సిట్ రైట్ అంటే కూర్చున్నావో లేదో గాని యిప్పుడమాత్రంసర్దుకొని కూర్చున్నావు గురూ కంగ్రాట్స్ మిస్టర్ జి.అంటేగణపతి-కాదు అడ్మిన్... యూ మే అండర్ స్టాండ్ (గీతపతి) అని అన్నాడు మూర్తి సీతాపతికిచేయి కలుపుతూ

"దాంతో తీరిపోతుందా లిటిల్ రిసెప్షన్ కమల్‌లోయివ్వాలిగురూ"

అచ్యుతం నోరుజారేసాడు

అంతలో బసులబిడ్స్ వచ్చేసరికి ఎవరో నవనాగరికతకు అలవాటుపడ్డ లో నెక్ బేక్ ఓపెన్ స్లీవ్ లెస్ జాకెట్ యింకా వగైరా అర్ధనగ్న దుస్తులుగల

అమ్మాయితారాజువ్వలా ఎక్కికొంచెం ముందుకు పోయింది.

మూర్తియిప్పుడునీవుచూసుకోవోయ్ ఛాన్సు"

ఆఅమ్మాయిని చూస్తూ అన్నాడు అచ్యుతం

"అబ్బా రంభకు కజిన్‌లావుంది గురూ" వెనుక అందాన్ని చూస్తూ అన్నాడు.

వెనుకచూసి మురిసిపోతున్నాడు- బ్యాక్ పర్సనాలిటీ ఫ్రంటు మున్సిపాలిటీ గల స్త్రీలున్నారని తెలీదుపాపం"

సీతాపతి ఆమాట అనేసరికి గీతకు నవ్వాగిందికాదు. యెలాగున్నా తప్పే ఈమగాళ్ళ దగ్గరనుకుంది. చీరకొంగు అడ్డుపెట్టి నవ్వుకుని.

ముగ్గురూ నవ్వడం అసలుఅమ్మాయి వెనుకకుచూడటం, నరసింహమూర్తి మూతి చింతకాయ తిన్నట్లు, ఆముదం తాగిన మొహంలా పెట్టడం రెండూ ఒకే సారి జరిగాయి.

"అందుకనేటి అచ్యుతం నాకప్పగించావు యీరంగులరాణిని సీతాపతిగారన్నట్లు గాబ్బు" (బాగులేదని)

"ఏమయిందేమిటిలేవోయ్! కాదూ కూడదంటే పనసకాయలా ముఖంమీద మొటిమలున్నాయి. ఒక్క క్లియర్‌సిల్ ఆయింట్‌మెంట్ తెచ్చివ్వు"

బస్ కోటీలో ఆగుతుండగా ఒక్కసారే లేస్తున్న గీత, సీతాపతి తలలు ఢీకొన్నాయి. అమెచీర అంచు సీతాపతి బూటుకాలికింద పడింది

"మిస్టర్ ... క్రిందకుచూడండి",

# నిరుపేద

కష్టసుఖాల చక్రంలో
అనాదినుండి బాధపడుతున్నది
అమాయకుడైన పేదవాడే!

# వాస్తవం

మనదేశానికి రైతులే రాజులు
పరిపాలిస్తున్నదిమాత్రం రాజకీయ
(ం) నాయకులు

# పేద-గొప్ప

ఓ పేదవాడు
కులాంతర వివాహంచేస్తే!
అది లేనితనం
అతన్నిచూస్తే! అందరికి
అనుమానం

ఓగొప్పవాడు
పేదవాడు చేసిందేచేస్తే!
అది గొప్పతనం
అతన్నిచూస్తే! అందరికి
మమ'కారం'

# ఎప్పుడు

కూలివాడు ధనవంతుడయ్యేదెపుడు
కులమతాల తేడా పోయేదెపుడు
అమాయకుడు అసాధ్యుడయ్యేదెపుడు
అవినీతి "నీతి"గా మారేదెపుడు
మరి మంచికిస్థానం దక్కేదెపుడు
ఎప్పుడు.... ఎప్పుడు.... ఇంకెపుడు

-కొంగల వెంకటేష్

గీతమాటలు యిప్పటికీ అతనిచెవిలో మారుమ్రోగుతుంది. పాపం ఆరోజు ఎంత బాధపడిందో!

ఆరాత్రి ఆలోచనలోవున్న సీతాపతికి అడ్డువస్తూ గోడగడియారం పదకొండు స్వరకొట్టింది. లైట్ఆర్పి వచ్చి బెడ్ మీద వాలాడు.

* * *

"మీతో చిన్నవిషయం మాట్లాడాలని పిలిపించాను. అదివిన్న తరువాతనన్ను క్షమిస్తారుకదూ!"

"గీతా నిన్ను నేను క్షమించడమా! నాయందు నీవు అంత తప్పుపని చేసిన విషయం వుందా!"

ఆమె ముఖంలోకే చూస్తున్నాడు సీతాపతి. అప్పటికి నెల రోజులయింది వారిప్రేమ ఆకాశానికి అంటుకున్నట్లు వ్యాపించింది. ఆరోజు గాంధీపార్కులో గులాబి పొదమాటున కూర్చున్నాడు. వచ్చేపోయే శకటాల ధ్వనులతో మారుమ్రోగుతుంది పరిసరాలు గగనాన పక్షులు రెక్కలువిప్పి సాయంసంధ్యలో గూళ్ళకు చేరుకుంటున్నాయి.

"నాకు పెళ్ళి నిశ్చయమయింది సీతాపతిగారు. అమ్మ నిశ్చయించినట్లునిన్ననే చెప్పింది"

వేలితో క్రిందరాస్తూ అంది.

నెత్తిమీద పిడుగుపడినట్లు అయిపోయాడు, కాళ్ళక్రింద భూమిదద్దరిల్లినట్లు భయపడ్డాడు.

"గీతా— వివాహం నాతో కాకుండా వేరొకరితోనీవు వివాహానికి ఒప్పుకొన్నావా గీతా!"

అమాయకముగా ఆమె ముఖంలోకి చూసాడు.

"ఏంచేయమంటారు మాఅమ్మకునేనొక్కర్తినే. మాఅమ్మంటేనాకెంతోగౌరవం ఆమె మాటలను నిరాకరించ లేనండి. అప్పుడే పెండ్లిపత్రికలు కూడా ప్రింటింగ్‌కి ఆర్డర్ యిచ్చిందట"

ఆమె చిన్న నవ్వుతో చూస్తూ అంది. అతని ముఖములో నెత్తురుచుక్క లేదు.

"గీత .. పెద్దవాళ్ళ గౌరవంయివ్వాలంటూ నీకున్నస్వాతంత్ర్యంపాడుచేస్తున్నావా? నీజీవితములో నీకు కావలసిన భర్తనుఎన్నుకోవడంలో కూడాఅధికారం లేదా గీత?"

"......"

అతని ప్రశ్నకు జవాబియ్యకుండా చూస్తూనవ్వుతున్నఆమె ప్రవర్తన ఆశ్చర్యం కలిగించింది

"ఎందుకు గీత నవ్వుతున్నావ్— నాకంటే శ్రీమంతుడు విద్యాధికుడయిన భర్తను ఎన్నియిచ్చింది మీఅమ్మ యిక నేనెందుకు? అందుకేగా ఆనందంగా నవ్వుతున్నావ్" ఆవేశముతో వూగిపోతున్నాడు.

"ఎందుకంత ఆవేశపడిపోతున్నారు ఏదోకొన్నాళ్ళు నడచినమనప్రేమ వివాహమైతేనేగాని సాఫల్యంగాదా? ఎవరితో సంబంధం ఎన్నాళ్ళో....అమాత్రందానికి విచారించడందేనికండి"...

నవ్వుతూనే హృదయం కోసేలా సమాధానమిచ్చిన గీతను చూడలేకపోతున్నాడు "గీత.... నీవు రాక్షసివి గీత అందుకే అంత కఠువుగా మాటలాడుతున్నావు. అసలు స్త్రీ ఒకర్నే ప్రేమిస్తుందంటారు గాని నీలో స్త్రీత్వం యేమి లేదు. ప్రేమంటే తెలీని అజ్ఞానివి— గీత నీవు నవ్వవద్దు గీత— నవ్వవద్దు— నేను బ్రతకలేను. నీ నవ్వు నాలో వున్న ఓర్మిని నశింపచేస్తుంది .. గీత వివాహమాడితే నీతోనే లేకపోతే నాకీ జన్మలో నీ మధుర స్మృతులలోనే పడి వుండనీ నా ముందు నుండి పో గీతా"

ప్రక్కకు తిరిగేసరికి గీత అక్కడ నుండి నిష్క్రమించింది.

"సారీ మిస్టర్ పతి.... వస్తా...."

గర్వంగా వెళిపోతున్న ఆమెనే చూస్తూ వుండిపోయాడు.

మూడు రోజులు గడచిపోయాయి. సీతాపతి ఆఫీసుకు శలవు పెట్టాడు నిద్రాహారాలు మాని దేవదాసులా ప్రేయసి కోసం పరితపిస్తున్నాడు.

అరోజు మధ్యహాన్నం తన తండ్రి వుత్తరం వచ్చింది

చిరంజీవి సీతాబాబుకు

తండ్రి దీవించి వ్రాయునది. నీకు హైదరాబాద్‌లో ఉద్యోగం వచ్చిన తరువాత సాంసారిక జీవితంలో పడతావనుకున్నాను గాని యింకా నీకు కాలేజీ జీవిత కుర్రతనం పోలేదనుకుంటాను. అందుకే నీకు ఒక గృహస్తుడిగా చేస్తే అటువంటి చేష్టలు మానుతావని నీకు పెళ్ళి నిశ్చయించాము. అమ్మాయి సాక్షాత్తూ లక్ష్మీదేవిలా వుంటుంది. ఒరే పాపం గీతను నీవలా రోజు ఏడిపించేవాడివంట అందుకే నాలుగు రోజుల క్రితం నీతో కలిసి తనకు పెళ్ళి వేరే వారితో నిశ్చయమయినట్లు తెలిపి నిన్ను కొంచం ఏడిపించింది వేరేగా భావించకు. గీత తల్లి స్వయాన మా పెదనాన్న కూతురు.

అంటే గీత నీకు ఏమవుతుందో వూహించుకో. నాకా విషయం మూడు నెలల క్రితమే తెలిసింది. మరో రోజు అలస్యం చేయకుండా రేపే బయలుదేరి గుంటూరు రావాలి యిందులోనే శుభలేఖ కూడా పంపిస్తున్నాను.

ఇట్లు
నీ తండ్రి
కృష్ణమూర్తి

శుభలేఖను ఉత్తరాన్ని చూస్తూ ఆనందంతో పొంగిపోయాడు.

చాలా రోజునుంచి సీతాపతి ఆఫీసుకు రాకపోవడం గీత కనిపించకపోవటం అనుమానం కలిగి ఆ సాయంకాలమే మూర్తి, అమృతం, సీతాపతి యింటికి వచ్చారు.

"వేరీజ్ గీత గురూ ?"

మూర్తి వస్తూనే అన్నాడు.

సీతాపతికి శుభలేఖ అందించగానే యిద్దరి మిత్రులు ముక్కుమీద వేలేసుకున్నారు.

"కన్‌గ్రాట్యులేషన్స్ మిస్టర్ సీతాపతి"

నో"...నో గీతాపతి మైండ్ యిట్."

హాలంతా అదిరేలా నవ్వుతున్నాడు ★

జయశ్రీ